# పుట్టగొడుగుల పెంపకంలో మెళకువలు




వివరాలకు సంప్రదించండి :

**యూత్ ఫర్ యాక్షన్**

**కృషి విజ్ఞాన కేంద్రం, మహబూబ్‌నగర్-I**

మదనాపురం, వనపర్తి జిల్లా, తెలంగాణ. Pin : 509 110, Cell : 9581262296

Email : kvk_mahaboobnagar@yahoo.co.in website : www.yfakvkmahabubnagar.org

బుక్‌లెట్ నెం: **YFA-KVK, Mahabubnagar - I**
పబ్లికేషన్ నెం: 9/2023

**సంవత్సరం : 2023**

ఆధారం :
ఆర్. అనిత, వి. రాజేందర్ కుమార్, డా॥ జి. భవాని, కె. సురేష్ కుమార్, ఎ. మస్తానయ్య

వెబ్‌సైట్ : **www.yfakvkmahabubnagar.org**

ప్రచురణ :
డా॥ దాదాసాహెబ్ త్రయంబక్ కొగారె
సీనియర్ శాస్త్రవేత్త & హెడ్
**ICAR-YFA/ Krishi Vigyan Kendra, Mahabubnagar - I**
మదనాపురం, వనపర్తి – 509110.

ఇక్కడ ముద్రించబడింది :
గీతా ఆర్ట్స్ & స్క్రీన్స్
ఓల్డ్ బస్టాండ్ దగ్గర, మహబూబ్‌నగర్
సెల్ : 8019 619 719, e-mail : geethaarts.raju@gmail.com

# పరిచయం

పుట్టగొడుగులు అనేవి వృక్ష్య రాజ్యంలో ఫుంగి జాతికి చెందిన మొక్కలు. కానీ వీటిలో పత్రహిరతం లేకపోవడం వలన ఇతర మొక్కలు వలె ఆకుపచ్చగా కాకుండా తెల్లగా ఉంటాయి. ఈ పుట్టగొడుగులలో ఎన్నో రకాలు ఉన్నాయి. ప్రకృతి సిద్ధంగా మనకు లభించే పుట్టగొడుగులలో కొన్ని తినదగినవి కాగా మరికొన్ని విషపురితమైనవి. తినదగిన పుట్టగొడుగులలో మన రాష్ట్రంలో చిన్న మరియు సన్నకారు రైతులు తక్కువ ఖర్చుతో తేలికగా పెంచకోదగిన పుట్టగొడుగులలో ముత్యపు చిప్ప పుట్టగొండుగులు, పాలపుట్టగొడుగులు మరిఉ వరిగడ్డి పుట్టగొడుగులు ప్రధానమైనవి.

ప్రపంచవ్యాప్తంగా పుట్టగొడుగులఉత్పత్తి మరియు వినియోగం చాలా వేగంగా పెరుగుతున్నాయి. పుట్టగొడుగులలో పోషక మరియు ఔషద లక్షణాలు ఎక్కువ ఉండటం వలన మరియు అదనంగా, కోర్సు యొక్క ఏకైక రుచి మరియు ఆకృతి వలన కూడా వినియోగం పెరగడం జరిగింది. ప్రపంచంలో పుట్టగొడుగులఉత్పత్తి సుమారు 12 మిలియన్ టన్నులు మరియు వార్షిక వృద్ధి రేటు ఇప్పటికి 8% పైన ఉంది. భారత్ కూడా ఆలస్యంగా ప్రారంభమైనప్పటికి, పుట్టగొడుగులఉత్పత్తిలో వేగంగా ఉంది.

పుట్టగొడుగులు మంచి పోషకాలను కలిగి ఉన్నది. ముఖ్యంగా చాలా మంచి నాణ్యమైన ప్రోటీన్ లైసిన్ సమృద్ధిగా ఉంటుంది మరియు తృణదాన్యాలఆధారికత ఆహారంతో పుట్టగొండుగులను తీసుకోవచ్చును.

భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు తృణధాన్యాలపై ఎక్కువగా ఆధారపడుతున్నవి. కాబట్టి పుట్టగొడుగులను పోషకాహార లోపంతో పోరాడటానికి ప్రోటీన్ యొక్కగొప్ప మూలం మరియు సరైనది అని ఎఫ్.ఎ.ఓ. గుర్తించడం జరిగినది.

పుట్టకగొడుగులు అనేవి వృక్షరాజ్యంలో ఫంగై జాతికి చెందిన మొక్కలు, కాని వీటిలో పత్రహరితం లేకపోవడం వలన ఇతర మొక్కలు వలె ఆకుపచ్చగా కాకుండా తెల్లగా ఉంటాయి. ఈ పుట్టగొడుగులో ఎన్నో రకాలు ఉన్నాయి. ప్రకృతిసిద్ధంగా మనకు లభించే పుట్టగొడుగులలో కొన్ని తినదగినవి కాగా మరికొన్ని విషపూరితమైనవి. తినదగిన పుట్టగొడుగులలో మన రాష్ట్రంలో చిన్న మరియు సన్నకారు రైతులు తక్కువ ఖర్చుతో తేలికగా పెంచుకోదగిన పుట్టగొడుగులలో ముత్యపుచిప్ప పుట్టగొడుగులు, పాలపుట్టగొడుగులు మరియు వరిగడ్డి పుట్టగొడుగులు ప్రధానమైనవి.

పుట్టగొడుగులలో అనేక పోషకపదార్థాలు ఉనన్నాయి. ముఖ్యంగా మాంసకృత్తులు, పీచుపదార్థాలు మరియు ఆమైనో ఆమ్లాలు అధికంగా ఉండటం వలన వీటి పెంపకం ప్రాధాన్యతను సంతరించుకుంటూ ఉన్నది.

# స్వయం-ఉపాధికి పుట్టగడుగులపెంపకం - మెళుకువలు

## పుట్టగొడుగులప్రాముఖ్యత:

- వ్యవసాయం నుంచి వచ్చిన వ్యర్థ పదార్థాలతో పుట్ట గొడుగులను నిర్ణీత కాలంలో పెంచవచ్చును.
- పుట్టగొడుగులు సారవంతమైన నేలమరియు సూర్యరశ్మి లేకపోయినా పెరుగుతాయి.
- పుట్టగొగుగులు ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. పుట్టగొడుగులు వైరల్ ఇన్‌పెక్షన్‌లు రాకుండా కాపాడుతాయి మరియు శిలీంధ్ర, బాక్టీరియాలకు వ్యతిరేకంగా పనిచేస్తాయి.
- ఆహార ధాన్యాలలో మరియు పండ్లతో పోటీ పడకుండా ఆహార ఉత్పత్తిలో తమ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. పుట్ట గొడుగులకు ఎగుమతి ప్రాధాన్యత ఎక్కువగా ఉంది.
- పుట్టగొడుగులపెంపకం వలన గ్రామీణ ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుంది.
- పుట్టగొడుగులను తక్కువ ఖర్చు మరియు సౌలభ్యమైన పరికరాలతో పెంచవచ్చును. పుట్టగొడుగులను తక్కువ విస్తీర్ణంలో పెంచవచ్చును.

## పుట్టగొడుగులపౌషక ప్రయోజనాలు:

- పుట్టగొడుగులు అన్ని వయస్సులవాళ్ళు తీసుకోదగ్గ పూర్తి ఆరోగ్యకరమైన ఆహారం.
- పుట్టగొడుగులలో అధికశాతం ప్రోటీన్లు, విటమిన్లు మరియు లవణాలు ఉంటాయి. వీటిలో లైసిన్, ట్రిప్టోఫాన్, విటమిన్-సి, విటమిన్-బి, పోటాషియం, ఫాస్పరస్, సోడియం అధిక మోతాదులో ఉంటాయి.
- పుట్టగొడుగులలో కొలస్ట్రాల్ అసలు ఉండదు. కాని శరీరంలో విటమిన్-డి ని ఉత్పత్తి చేయడానికి అవసరమైన ఇగోస్టిరాల్‌ను కలిగి ఉంటుంది.
- వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తుంది.
- పుట్టగొడుగులలో ఉండే కొన్ని రకాలప్రోటీన్‌లకు, శరీరంలో ఉండే క్రొవ్వును కరిగించే గుణం ఉండటం వలన శరీర బరువు తగ్గించుకోవాలనే వారికి మంచి అవకాశం.
- అధిక రక్తపోటును అదుపులో ఉంచుతుంది.
- పుట్టగొడుగులు తక్కువ కేలరీలకలిగి ఉండటం, పిండిపదార్థం తక్కువగా ఉండటం వలన షుగర్ వ్యాధిగ్రస్తులు కూడా వీటిని ఆహారంగా తీసుకొనవచ్చును.

| పోషక విలువల పట్టిక | | | | | |
|---|---|---|---|---|---|
| పుట్టగొడుగు రకం | పిండి పదార్థం (గ్రా/100 గ్రా.) | పీచు (గ్రా/100 గ్రా.) | ప్రోటీన్ (గ్రా/100 గ్రా.) | కొవ్వు (గ్రా/100 గ్రా.) | శక్తి (గ్రా/100 గ్రా.) |
| ముత్యపు చిప్ప పుట్టగొడుగు | 57.60 | 8.70 | 30.40 | 2.20 | 265 |
| పాల పుట్టగొడుగు | 62.26 | 3.40 | 17.69 | 4.10 | 391 |
| వరిగడ్డి పుట్టగొడుగు | 54.80 | 5.50 | 37.50 | 2.60 | 305 |
| బటన్ పుట్టగొడుగు | 46.17 | 20.90 | 33.48 | 3.10 | 499 |

## పుట్టగొడుగుల్లో రకాలు :

పుట్టగొడుగులలో తినదగినవి/ఔషధ గుణాలు కలిగినవి మరియు విషపూరితమైన రకాలు లభ్యమౌతున్నాయి. సహజంగా దొరకే పుట్టగొడుగులే కాకుండా కొన్ని రకాల పుట్టగొడుగులను ఉష్ణోగ్రత గాలలో తేమ, వెలుతురు, కార్బన్ డై ఆక్సైడ్‌ను మొదలుగునవి నియంత్రించుకొని సాగు చేయవచ్చును. పుట్టగొడుగులను సాగు చేసేందుకు సానుకూల పరిస్థితుల బట్టి మన దేశంలో దిగువ ఇచ్చిన రకాలను కాలానుగుణంగా పెంచవచ్చును లేదా వాటి సాగు కోసం అవసరమయ్యే అనుకూల పరిస్థితులను తయారుచేసుకొని సాగు చేయవచ్చును.

1. ముత్యపుచిప్ప పుట్టగొడుగు
2. పాల పుట్టగొడుగు
3. వరిగడ్డి పుట్టగొడుగు
4. బటన్ పుట్టగొడుగు

| పుట్టగొడుగుల సాగు కోసం వివిధ రకాల అనుకూల పరిస్థితులు | | | |
|---|---|---|---|
| | ముత్యపు చిప్ప పుట్టగొడుగు | పాల పుట్టగొడుగు | వరిగడ్డి పుట్టగొడుగు |
| ఉష్ణోగ్రత | 10-30 సెంగ్రే. | 25-35 సెం.గ్రే. | 28-36 సెం.గ్రే. |
| గాలిలో తేమ | 75-85 శాతం | 80-85 శాతం | 80-85 శాతం |
| 1 కిలో తడిగడ్డికి విత్తన మోతాదు | 25 గ్రా. | 40-50 గ్రా. | 25 గ్రా. |
| పంట వ్యవధి | 40-60 రోజులు | 45-60 రోజులు | 20-40 రోజులు |
| మొదటి పంట సమయం | 22-25 రోజుల మధ్య | 36-40 రోజుల మధ్య | 10-15 రోజుల మధ్య |
| పంట దిగుబడి-ఒక కిలో విత్తనానికి | 8-10 కిలోలు | 6-8 కిలోలు | 4-6 కిలోలు |

## పుట్టగొడుగు విత్తనాన్ని ఉత్పత్తి చేసే విధానం:

### కావలసిన వస్తువులు :

తల్లిస్పాన్ (మదర్‌స్పాన్), ప్రెషర్ కుక్కర్, ఇనాక్యులేషన్ గది (5×6×7 అడుగులు), అతినీలలోహిత బల్బు, జొన్నలు లేదా గోదుములు స్టౌవ్, గ్లూకోజ్ / సెలైన్ సీసాలు, నాన్ అబ్సార్బెంట్ దూది, స్పిరిట్ దీపం, ఇనాక్యులేషన్ దూది, కాల్షియం దూది, కాల్షియం కార్బోనేట్, కాల్షియం సల్ఫేట్, దారం

### తయారీ :

జొన్న లేదా గోదుమ విత్తనాలకు అంతే పరిమాణం గలమంచినీటిలో దాదాపు 20-30 నిమిషాలు ఉండకబెట్టాలి. ఉడికిన గింజలకు కిలోకు 20 గ్రా. కాల్షియం కార్బోనేట్+5 గ్రా. కాల్షియం సల్ఫేట్ పొడిని పట్టించాలి. కాల్షియం కార్బోనట్ కలపడం వలన ఉదజని (పి.హెచ్.) శాతం 7 వరకు ఉండి పుట్టగొడుగులశిలీంద్రం పెరగడానికి దోహదపడుతుంది. అలాగే కాల్షియం సల్ఫేట్ వాడటం వలన శిలీంద్రం త్వరగా పెరుగుతుంది. పైన తెలిపిన మిశ్రమాన్ని శుభ్రపరిచిన గ్లూకోజ్ సీసాల్లో 3/4వ వంతు వరకు నింపాలి లేదా పాలీ ప్రొపిలిన్ సంచులు (400 గేజ్ మందం) లలో 3/4వ వంతు వరకు నింపాలి నీను పీల్చని దూది గట్టిగా వాటి మూతికి పెట్టాలి. నలుచదరంగా వున్న 4 కాగితపు ముక్కలలో దూది పై నుండి కప్పి, సీసాలకు రబ్బరు బ్యాండ్‌లు పెట్టాలి. తర్వాత ఆటోక్లేవ్‌లో 15 పౌండ్ల పీడనం వద్ద 11/2 గంట పాటు ఉంచి తరువాత గది ఉష్ణోగ్రత వద్ద 24 గంట పాటు చల్లార్చాలి. శుభ్రపరిచిన సీసాలో ఇనాక్యులేషన్ చేయటానికి అతినీలలోహిత దీపం లేదా స్పిరిట్‌దీపం వద్ద ఇనాక్యుటేషన్ చేసేముందు గదిలో అతినీలలోహిత దీపం 30 నిమిషాలు ఉంచితే సూక్ష్మజీవులు అన్ని చనిపోతాయి. తల్లిస్పాన్‌ను సీసాలోనికి స్పిరిట్ దీపం వద్ద కొద్దిగా వేసి వెంకటనే శుభ్రమైన దూదితో మూసివేయాలి. ఇనాక్యులేషన్ సీసాలను 25 + 1° సెంటీగ్రేడ్ వద్ద 15 రోజులపాటు నిల్వ ఉంచితే పుట్టగొడుగులశిలీంద్రం పెరిగి స్పాన్ తయారవుతుంది. స్పాన్ సీసాలలో గింజలచుట్టూ తెల్లగా సిల్క్‌లా ఉండే అది స్వచ్ఛమైన విత్తనం. స్పాన్ వాడకుండా ఎక్కవ రోజులు నిల్వ ఉంచితే గోధుమ / పసుపు రంగుగా మారి నీరు చేరుతుంది. అలాంటి విత్తనం వాడితే దిగుబడి తగ్గే అవకాశం ఉంటుంది. పాలపుట్టగొడుగులు, వరిగడ్డి అవసరం. ఒక సారి స్పాన్ బాటిల్ మూత తెరిచిన తరువాత అంతా ఉపయోగించి వాడాలి. మిగిల్చి మళ్లి వాడకూడదు.

వివిధ రకాలపుట్టగొడుగులవిధానాన్ని ఈ క్రింది వివరించడమైనది.

వీటి పెంపకానికి వ్యవసాయ వ్యర్థపదార్థాలైన వరి, గోధుమ గడ్డి, కొబ్బరి పీచు, వరి పట్టు, తవుడు, జొన్న చొప్ప మొదలగునవి అనుకూలం. వీటిలో లిగ్నిన్, సెల్యులోజ్ అధికంగా ఉండటం వలన మంచి పోషక విలువలు గలఆహారాన్ని అందిస్తాయి. బటన్ పుట్టగొడులపెంపకాని చల్లని వాతావరణం కొండ ప్రాంతాలు, ముఖ్యంగా ఉత్తర భారతదేశంలోని హిమాచల్ ప్రదేశ్, సిమ్లా అనుకూలమైనవి. వీటి పెంపకం మన రాష్ట్రంలో చేపట్టడం అధిక ఖర్చుతో కూడుకున్నది. వీటి పెంపకానికి ఇన్సులేటడ్ గదులు, ఏ.సి.లు. హ్యుమిడిఫైయర్స్ అవసరం.

1. ముత్యపుచిప్ప పుట్టగొడుగులపెంపకం:

ఈ రకం పుట్టగొడుగులను ముఖ్యంగా శీతోష్ణ మరియు సమశీతోష్ణ మండలపు వాతావరనంలో పెంచుటకు అనుకూలం. ప్లూరోటస్ ఆస్ట్రియేటర్స్, సాజర్కాజు, ప్లూరోటస్ ఫ్లోరిడా, ప్లూరోటస్ సాపిడస్ అను నాలుగు రకాలజాతులు ముత్యపు చిప్ప పుట్టగొడుగులపెంపకమునకు అనుకూలమైనవి. ఈ జాతులను 150-300 సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత పరిస్థితులలో పెంచవచ్చును. ప్లూరోటస్ జాతులను వివిధ రకాలవ్యవసాయ ఆధారిత వ్యర్థాలమీద (వరిగడ్డి, తవుడు, మొక్కజొన్న కంకెలు మరియు ప్రతి వ్యర్థాలవంటివి) పెంచవచ్చు. అయితే మనకు వరిగడ్డి అధికంగాల భిస్తుంది.క˘నుకవ రిగడ్డినివ ముడిస˘రుకుగాఉ పయోగించిసాˉగు చేసుకోవచ్చును. వీటిని ఉత్పత్తి చేసే పద్ధతి చాలా సులభంగా వుంటుంది. (వరిగడ్డి, తవుడు, మొక్కజొన్న కంకెలు మరియు ప్రతి వ్యర్థాలవంటివి) పెంచవచ్చు. అయితే మనకు వరిగడ్డి అధికంగా లభిస్తుంది. కనుక వరిగడ్డిని ముడి సరుకుగా ఉపయోగించి సాగు చేసుకోవచ్చును. వీటిని ఉత్పత్తి చేసే పద్ధతి చాలా సులభంగా వుంటుంది.

## సాగు చేయు విధానం :

**1. గది నిర్మాణం :** ఈ రకం పట్టగొండుగులపెంపకాన్ని తక్కువ ఖర్చుతో చేపట్టవచ్చును. పుట్టగొడుగులఉత్పత్తి సామర్థ్యం బట్టి గది నిర్మాణం చేపట్టాలి. గది నిర్మాణానికి కావలసిన సామాగ్రి

1) వెదురు కర్రలు
2) తాటాకులు లేదా కొబ్బరి ఆకులు
3) గోనె పట్టాలు

4) వ్రేలాడదీయడానికి త్రాళ్ళు

5) కోయ్య లేదా ఇనుపరాకులు

## 2. వరిగడ్డి ఎంపిక తయారీ :

ఒక సంవత్సరం వయస్సు మరియు ఆరోగ్యకరమైన కుళ్ళపైన వరిగడ్డిని పుట్టగొడుగులపెంపకానికి ఎంపిక చేసుకోవాలి. పూర్తిగా పక్వానికి అంటే బాగా పండిన గడ్డిని తీసుకోవాలి. పండకుండా కొంచెం పచ్చగా కోసిన గడ్డిని ఉపయోగించకూడదు. శ ుభ్రమైనవ రిగడ్డిని3 న ుండి5 ెం.మీ.వ ుక్కలుగా కత్తిరించుకోవాలి.

## 3. వరిగడ్డిని సూక్ష్మ జీవిరహితం చేయడం :

3 నుండి 5 సెం.మీ. పొడవు గలవరిగడ్డి ముక్కలను ఈ క్రింది పద్ధతులలో శుద్ధి చేయవచ్చును.

### 1) వేడి నీటి పద్ధతి :

3 నుంచి 5 సెం.మీ. పొడవు గలవరిగడ్డి ముక్కలను నీటిలో 12-16 గంటలు నానబెట్టాలి. మరుసటి రోజు ఈ గడ్డి ముక్కలను మరుగుతున్న నీటిలో $100^{\circ}$ సెం.గ్రే. ఉష్ణోగ్రత వద్ద 30 నుంచి 45 నిమిషాలు ఉడకబెట్టి శుద్ధి చేసుకోవాలి. అధిక సంఖ్యలో సాఉ చేయటానికి ఈ పద్ధతి అనువైనది కాదు.

### 2) రసాయన పద్ధతి :

ఈ పద్ధతిలో అయితే 100 లీటర్ల నీటిలో 7.5 గ్రా. బావస్టిన్ లేదా కార్బండజిమ్ + 125 మి.లీ. ఫార్మలిన్ కలిపి దానిలో కత్తిరించిన గడ్డి సరిపడునంత వేసి 16 నుంచి 18 గంటలపాటు ఉంచి శుద్ధి చేయాలి.

## 4. వరిగడ్డిని ఆరబెట్టుట :

శుద్ధి చేసిన గడ్డిని శుభ్రమైన ప్రదేశంలో ఆరబెట్టాలి. వరిగడ్డిలో 65 నుండి 70 శాతం తేమ ఉండే విధంగా చూసుకోవాలి. అంటే గడ్డిని అరచేతి మధ్య పిండినప్పుడు నీరు రాకుండా ఉండాలి. అలాగే పూర్తిగా ఎండిపోకూడదు. ఈ విధంగా వరిగడ్డిని తయారు చేసుకొని విత్తనం వేయుటకు ఉపయోగించాలి.

## 5. కవర్లలో గడ్డిని, విత్తనంను అమర్చే విధానం :

20 నుంచి 30రోజులవయస్సు గలతాజాగా ఉన్న విత్తనాన్ని ఎంపిక చేసుకోవాలి. సీసా లేదా ప్లాస్టిక్ కవర్లలో ఉన్న స్పాన్‌ను వాటి నుంచి వేరు చేసి ముద్దగా ఉన్న స్పాన్‌ను ఉండలు లేకుండా గింజలుగా విడిపోయేలా చేసుకోవాలి. స్పాన్ గింజలను గట్టిగా నొక్కితే గింజలపై ఉన్న శిలీంధ్రం చనిపోతుంది. కనుక జాగ్రత్తగా వాటిని విడదీయాలి.

తరువాత 125-150 గేజ్ మందం గల12x18 లేదా 14x24 అంగుళాలసైజు ప్లాస్టిక్ కవర్లు తీసుకొని వాటికి 12-15 చిన్న రంధ్రాలు అన్ని వైపులా ఏర్పరుచుకోవాలి.. ప్లాస్టిక్ కవరులో శుద్ధి చేసిన గడ్డి ముక్కలను 3 అంగుళాలమందం వేసి, స్పాన్‌ను గడ్డి అంచులచుట్టూ వేయాలి. ఇలా 5 లేదా 6 వరుసలు వేసుకోవాలి. చివరి వరుసగా గడ్డిని వేసుకొని పాలిథిన్ సంచులను రబ్బరు బ్యాండుతో గట్టిగా కట్టుకోవాలి. కింది భాగంలో అధికంగా ఉన్న నీరు పోయేందుకు 5-2 రంధ్రాలు ఏర్పరుచుకోవాలి. ఒక కిలో తడి గడ్డికి 25 గ్రా. స్పాన్‌ను వేసుకోవాలి.

### 6. సంచులను వ్రేలాడ దీసే విధానం:

సంచులను వేలాడదిసే గద్లిఓ కొయ్య లేదా ఇనుప ర్యాక్‌ను ముందుగా 2 శాతం ఫార్మలిన్‌తో శుద్ధి చేసి తరువాత తయారు చేసిన బెడ్లను వరుస క్రమంలో వేలాడ దీసుకోవాలి. గదిలోని ఉష్ణోగ్రతను 22°-26° సెం.గ్రే. ఉండేటట్లు చూసుకోవాలి. ఇందుకోసం ఆ గదిలో నాలుగు వైపులా గోనె పట్టాలను వ్రేలాడ దీసి, ఆ గోనె పంచులను రోజుకు 2 నుంచి 3 సార్లు తడిపేటట్లు ఏర్పాటు చేసుకోవాలి.

### 7. యాజమాన్యం:

విత్తనం వేసిన రోజు నుంచి 16-18 రోజులవరకు కవర్లకు నీరు వేయనవసరం లేదు. 16-18 రోజులమధ్య పాలిథిన్ కవర్లను జాగ్రత్తగా వేరు చేయాలి. మరుసటి రోజు నుంచి బ్యాగులపై రోజుకు రెండుసార్లు నీటిని స్ప్రేయర్లను ఉపయోగించి నీటిని చల్లాలి. 18-20 రోజులనుంచి పుట్టగొడుగులు రావటం మొదలుపెడుతుంది. ఈ సమయంలో కొంచెం వెలుతురు తగలవచ్చు. తరువాత 4-5 రోజులలో పుట్టగొడుగులు కోతకు వస్తాయి. పుట్టగొడుగులను కొద్దిగా చేతితో తిప్పుతూ బెడ్ నుంచి వేరు చేయాలి. మొదటి కోత పూర్తి అయిన తరువాత ప్రతి పది రోజులవ్యవధిలో 2వ, 3వ, 4వ పంట వస్తుంది.

### 8. ప్యాకింగ్ మరియు మార్కెటింగ్:

వీటిని ఎండబెట్టుకొన 3 నుండి 4 నెలలవరకు నిల్వ చేసుకొనవచ్చును. ఇలా ఎండబెట్టిన పుట్టగొడుగులు ఆకర్షణీయంగా ఉంటాయి. ఎక్కవ దిగుబడిని పొందవచ్చును. మరియు కూలీలఖర్చు తక్కువ.

## 2. పాలపుట్టగొడుగులు పెంపకం :

పాలపుట్టగొడుగులను సాగు చేయడానికి 25$^\circ$-35$^\circ$ సెం.గ్రే. ఉష్ణోగ్రతా ప్రాంతాలు అనుకూలం. ఈ రకం పుట్టగొడుగులకు ఉత్పాదక సామార్థ్యం ఎక్కువ. దీని పెంపకానికి 70-80 శాతం తేమ ఉండాలి. మంచి ఆకర్షణీయమైన రంగు, సులభంగా సాగు చేయటం. నిల్వ ఉండే సామర్థ్యం వలన గత రెండు, మూడు సం..లుగా భారతదేశంలో అధికంగా సాగు చేయబడుతుంది.

సాగు చేయు విధానం :

### 1. గది నిర్మాణం :

ఈ రకం పుట్టగొడుగులపెంపకాన్ని తక్కువ ఖర్చుతో చేపట్టవచ్చును. పుట్టగొడుగులఉత్పత్తి సామార్థ్యం బట్టి గది నిర్మాణం చేపట్టాలి. గది నిర్మాణానికి వావలసిన సామాగ్రి

1) వెదురు కర్రలు 2) తాటాకులు లేదా కొబ్బరి ఆకులు

### 2. వరిగడ్డి ఎంపిక తయారి :

ఒక సంవత్సరం వయస్సు మరియు ఆరోగ్యకరమైన కుళ్ళిన వరిగడ్డిని, పుట్టగొడుగులపెంపకానికి ఎంపిక చేసుకోవాలి. పూర్తిగా పక్వానికి అంటే బాగా పండి గడ్డిని తీసుకోవాలి. పండకుండా కొంచెం పచ్చగా కోసిన గడ్డిని ఉపయోగించకూడదు. శుభ్రమైన వరిగడ్డిని 3 నుంచి 5 సెం.మీ. ముక్కలుగా కత్తిరించుకోవాలి.

### 3) వరిగడ్డిని సూక్ష్మ జీవిరహితం చేయడం :

3 నుంచి 5 సెం.మీ. పొడవు గలవరిగడ్డి ముక్కలను ఈ క్రింది పద్ధతులలో శుద్ధి చేయవచ్చును.

1) వేడి నీటి పద్ధతి : 3 నుంచి 5 సెం.మీ.పొడవు గలవరిగడ్డి ముక్కలను నీటిలో 12-16 గంటలు నానబెట్టాలి. మరుసటి రోజు ఈ గడ్డి ముక్కలను మురుగుతున్న నీటలో 100$^\circ$ సెం.గ్రే. ఉష్ణోగ్రత వద్ద 30 నుంచి 45 నిమిషాలు ఉడకబెట్టి శుద్ధి చేసుకోవాలి. అధిక సంఖ్యలో సాగు చేయటానికి ఈ పద్ధతి అనువైనది. కాదు.

2) రసాయన పద్ధతి : ఈ పద్ధతిలో అయితే 100 లీటర్ల నీటిలో 7.5 గ్రా. బావస్టిన్ లేదాకార్బండజిమ్+ 1 25వీ ఎం.లి.ఫార్మలిన్ కలిపిదానిలో కత్తిరించినగడ్డి సరిపడునంత వేసి 16 నుంచి 18 గంటలపాటు పాటు ఉంచి శుద్ధి చేయాలి.

**4) వరిగడ్డిని ఆరబెట్టుట:**

శుద్ధి చేసిన గడ్డిని శుభ్రమైన ప్రదేశంలో ఆరబెట్టాలి. వరిగడ్డిలో 65 నుండి 70 శాతం తేమ ఉండే విధంగా చూసుకోవాలి. అంటే గడ్డిని అరచేతి మధ్య పిండినప్పుడు నీరు రాకుండా ఉండాలి. అలాగే పూర్తిగా ఎండిపోకూడదు. ఈ విధంగా వరిగడ్డిని తయారు చేసుకొని విత్తనం వేయుటకు ఉపయోగించాలి.

**5) గడ్డిని కవర్లలో విత్తనం అమర్చే విధానం:**

స్వచ్ఛమైన తెల్లని స్పాన్ శుభ్రమైన ట్రేలో తీసుకొని ఉండలు లేకుండా చేయాలి. 100 గేజ్ మందం గల12" 16 అంగుళాలసైజ్ కవర్లు తీసుకొని వాటికి 1 మి.మీ. సైజ్ గలరంధ్రాలు చేయాలి. ప్లాస్టిక్ కవర్‌లో శుద్ధి చేసిన గడ్డి ముక్కలను 5 సెం.మీ. మందం వేసి స్పాన్‌ను గడ్డి అంచులచుట్టూ మరియు మధ్యలో కూడా వెయ్యాలి. కిలో తడి గడ్డికి 40-50 గ్రా.లవిత్తనం వేసుకోవాలి. విత్తనం నింపుకొన్న తరువాత రబ్బరు బ్యాండుతో మూతి బిగించాలి. ఇలా తయారైన బెడ్లను చీకటి గదిలో 20-25 రోజులు ఉంచి ఉష్ణోగ్రత 25°-35° సెం.గ్రే. తేమ 80 శాతం ఉండేటట్లు చూసుకోవాలి. 20 రోజులతరువాత శిలీంధ్రం దట్టంగా వ్యాపిస్తుంది. ఆ తరువాత బ్యాగులపై కేసింగ్ చేసుకోవాలి.

**6) కేసింగ్ చేయుట:**

20-25 రోజులచీకటి గదిలో శిలీంధ్రం వ్యాపించిన తరువాత కేసింగ్ చేయాలి. కేసింగ్ తయారు చేయడానికి మంచి సారవంతమైన మెత్తని మట్టి 75 శాతం మరిఉ ఇసుక 25 శాతం కలిపి కేసింగ్ చేయుటకు ఉపయోగించవచ్చు. ఈ మిశ్రమాన్ని తీసుకొని 2 శాతం ఫార్మలిన్ ద్రావణంలో బాగా కలిపి పాలథిన్ కవర్‌తో కప్పి ఉంచాలి. ప్రతి రెండు రోజులకు ఒకసారి పాలథీన్ కవర్‌ను తీసి బాగా కలిపి పాలిథీన్ కవర్‌ను మరలా కప్పుతూ ఉండాలి. ఇలా వారం రోజులవరకు కొనసాగించాలి. చివరిగా ఫార్మలిన్ వాసన పూర్తిగా పోయిన తర్వాత కేసింగ్‌కు ఉపయోగించుకోవాలి. కేసింగ్ చేయుటకు ముందుగా విత్తనం నింపి ఉన్న బ్యాగు ఉపరితలంపై కార్బండిమ్ (0.1 శాతం) + ఫార్మలిన్ (0.5 శాతం) ద్రావణాన్ని స్ప్రే చేసి 3-4 సెం.మీ. మందంలో కేసింగ్ చేసుకోవాలి.

**7) ఉష్ణోగ్రత మరియు తేమను క్రమబద్ధీకరించుట:**

కేసింగ్ చేసిన తరువాత గదిలో 30°-35° సెం.గ్రే. ఉష్ణోగ్రత, తేమ 80 శాతం మంచి 90 శాతం ఉండేటట్లు చూసుకోవాలి. రోజుకి రెండు సార్లు కేసింగ్ మట్టి పై నీళ్ళు చల్లాలి. 10-12 రోజులలో శిలీంధ్రం ఉపరితలంపై కనిపంచగానే, గదిలో ఉండే గాలిని గంటకు 3-4 సార్లు మార్చుతూ ఉండాలి. పై మార్పులకు 3-5 రోజులలో పుట్టగొడుగులు రావడం మొదలవుతాయి.

### 8) ప్యాకింగ్ మరియు మార్కెటింగ్ :

కేసింగ్ చేసిన 10-15 రోజులలో పుట్టగొడుగులు కోతకు వస్తాయి. పుట్టగొడుగులు 6-10 సెం.మీ. వ్యాసం పెరిగిన తరువాత పుట్టగొడుగులను వేళ్ళతో తిప్పి కోయవచ్చును. తరువాత మట్టితో ఉన్న పుట్టగొడుగు దిగువ భాగాన్ని శుభ్రమైన బ్లేడ్‌తో కోసి మార్కెటింగ్ చేయవచ్చు. తరువాత ప్రతి 15 రోజులవ్యవధిలో 2వ, 3వ పంటచేతికివస్తుంది. పుట్టగొడుగులుతీసినతరువాతబెడ్లనుఎప్పటికప్పుడు గమనిస్తూ బావిస్టిన్ 0.1 శాతం లేదా కార్బండిజిమ్ 2 శాతంతో వారం రోజులవ్యవధిలో పిచికారి చేస్తే చీడపీడలనివారణ జరిగి ఆరోగ్యవంతమైన పుట్టగొడుగులను పొందవచ్చును.

### 9) పాలపుట్టగొడుగులవలన లాభాలు :

పాలపుట్టగొడుగులను 20 రోజులపాటు నిల్వచేయవచ్చు. అధిక రుచి కలిగి ఉంటాయి మరియు ఆకర్షణీయంగా ఉంటాయి.

## 3. వరిగడ్డి పుట్టగొడుగులపెంపకం :

వివిధ రకాలవాల్వేరియాల్లా జాతులు తినడానికి అనుకూలమైనవి. ఇందులో ముఖ్యంగా వాల్వేరియల్లా, జాంబిసినా, వాల్వెరియల్లా డిప్లాపియా, వాల్వేరియాల్లా వాల్వేసియా రకాలు భారతదేశంలో పంచుతున్నారు. వాల్వేరియాల్లా వాల్వేసియా నలుపురంగులో, వాల్వేరియాల్లాడిప్లాసియతెలుపురంగులోఉంటాయి. ఈ పుట్టగొడుగులపెంపకానికి 28°-36° సెం.గ్రే. ఉష్ణోగ్రత మరియు 80-85 శాతం తేమ అవసరం.

### సాగు చేయు విధానం :

#### 1) గది నిర్మాణం :

ఈ రకం పుట్టగొడుగులు మిగిలిన పుట్టగొడుగులపెంపకం కన్నా తక్కువ ఖర్చుతో పెంచవచ్చును. పుట్టగొడుగులఉత్పత్తి సామార్థ్యాన్ని బట్టి గది నిర్మాణాన్ని చేపట్టవచ్చును. ఈ రకపు పుట్టగొడుగులపెంపకానికి ఎక్కువ ఉష్ణోగ్రత అవసరం ఉంటుంది. కనుక ఈ పుట్ట గొడుగులను చెట్ల క్రింద, ఆరుబయట పెంచవచ్చును.

#### 2) వరిగడ్డి ఎంపిక, తయారీ :

పుట్టగొడుగులపెంపకానికి ఆరోగ్యవంతమైన గడి (చొప్ప) ని ఉపయోగించవలెను. గడ్డిలో ఉన్న సెల్యులోజ్‌ను పుట్టగొడుగు యొక్క శిలీంద్రం గ్రహించుకుని పెరుగుతుంది. కనుక ఆరోగ్యవంతమైన గడ్డిని పుట్టగొడుగులపెంపకంలో ఉపయోగించవచ్చును. ముందుగా వరి గడ్డి చొప్పను 40 సెం.మీ. పొడవులో కత్తిరించుకోవాలి. తరువాత కత్తిరించిన గడ్డిని 10 సెం.మీ. మందలో కట్టలుగా కట్టుకోవాలి.

**3) వరిగడ్డి కట్టలను క్రిమిరహితం చేయడం:**

తయారు చేసుకున్న గడ్డి కట్టలను పారుతున్న నీటిలో కాని, 2 శాతం కాల్షియం. కార్బనేట్ కలిగి ఉన్న నీటిలో 12 నుంచి 18 గంటలసమయం నానబెట్టుకోవాలి. ప్రతి 1000 లీటర్ల నీటికి 2 కె.జీ.లకాల్షియం. కార్బనేట్‌ను కరిగించి, 2 శాతం ద్రావణం తయారు చేయవచ్చు.

**4) బిడ్లను అమర్చే విధానం:**

ఇటుకలు పేర్చి ఏర్పాటు చేసుకన్న ప్లాట్ ఫారంపై 6-8 గడ్డి కట్టలను ఒక దాని క్క్రన ఒకటి పేర్చాలి. పుట్టగొడుగులవిత్తనాన్ని నాలుగు పక్కలా 10 సెం.మీ. ఎడంగా కుప్పలుగా ఉంచాలి.

దీనిపై సుమారు 5 గ్రా. (టీ స్పూన్) శనగపప్పు లేదా కందిపప్పు పొడి వేయ్యాలి. ఒక కిలో తడిగడ్డికి 25 గ్రా. స్పాన్ చొప్పున వేసుకోవాలి.

పై విధంగా మొదటి వరుసకు అడ్డంగా రెండో వరుస పేర్చాలి. ఈ విధంగా 4 వరుసులుగా గడ్డి కట్టలను పేర్చుతూ వరుసలమధ్య పుట్టగొడుగులవిత్తనం, పప్పుపొడి వేయాలి. 5వ వరుస గడ్డిని పేర్చిన తరువాత చేతులతో నొక్కి పాలిథిన్ కవరుతో కప్పాలి.

**5. యాజమాన్యం:**

ప్రతి రోజు కవరుపైన నీరు పిచకారి చేస్తూ, తేమను నియంత్రించుకోవాలి. నాలుగు రోజులతరువాత పాలథిన్ కవరును తీసివేసి 6వ రోజు నీటిని జాగ్రత్తగా చల్లాలి.వి త్తనంవ ేసిన1 0ల ేదా1 2వం ోజున ుంచిప ుట్టగొడుగులుం ావడం మొదలవుతాయి. పుట్టగొడుగులు విచ్చుకోకముందే అంటే గుండి దశలోనే వాటిని కోయాలి.

**6. ప్యాకింగ్ మరియు మార్కెటింగ్ :** ఈ రకపు పుట్టగొడుగులఎక్కువ విలువ ఉండవు. కోతకోసిన వెంటనే మార్కెటింగ్ చేయాలి మరియు వినియోగించాలి.

తక్కువ రోజులలో ఎక్కువ దిగుబడి పొందవచ్చు. కేవలం 15 రోజులలో 80 శాతం ఉత్పత్తి లభిస్తుంది. మిగిలిన పుట్టగొడుగులతో పోల్చుకుంటే పెట్టుబడి ఖర్చు తక్కువ. అధిక రుచిని కలిగి ఉంటాయి. చీడపీడలఉధృతి కూడా తక్కువ.

## పుట్టగొడుగుల కోత తరువాత తీసుకోవలసిన జాగ్రత్తలు

పుట్టగొడుగులను తాజాగా తీసుకోవడం మంచిది. అయితే వాస్తవ ఆచరణలో ఇది సాధ్యం కాకపోవచ్చు. అధిక ఉష్ణోగ్రత వద్ద నిల్వ చేయడానికి సరైన శ్రద్ధ ఇవ్వాలి. సాధారణంగా ఆమోదించబడిన కొన్ని పద్ధతులు ఇక్కడ వివరించబడ్డాయి.

**1) శీతలీకరణ/తక్షణ ప్యాకింగ్:**

తాజాగా పండించిన పుట్టగొడుగులను ఎలాంటి రంధ్రాలు చేయకుండా 25 గుజ్ పాలిథిన్ సంచుల్లో ప్యాక్ చేస్తారు. ప్యాకింగ్‌చేసిన వెటనే అవి 5° సెం.గ్రే. వద్ద రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేయబడతాయి. ఈ ప్రక్రియ నిల్వ జీవితాన్ని 3-5 రోజులు పొడిగిస్తుంది. ఈ ప్రక్రియ శ్వాసక్రియ రేటును తగ్గించడంలో మరియు నీటి నష్టాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. అదనంగా ఇది పుట్టగొడుగులబ్రౌనింగ్ మరియు ఆఫ్ ఫ్లేవర్ అభివృద్ధిని తగ్గిస్తుంది.

**2) ఫ్రీజ్-ఎండబెట్టడం:**

పుట్టగొడుగులను ముక్కలు చేసి 0.05 శాతం సోడియం మెటా బైసల్ఫైట్ మరియు 2 శాతం సాధారణ ఉప్పు ద్రావణంలో 30 నిమిషాలు ముంచాలి. వారు 2 నిమిషాలు వేడినీటిలో బ్లాంచ్ చేసి, తర్వాత చల్లబరుస్తారు. ఇది 12° సెం.గ్రే. వద్ద ఒక నిమిషం పాటు స్థంభింపచేసి -2° సెం.గ్రే. వద్ద నిల్వ చేయాలి. ఈ ప్రక్రియ 3-4 నెలలనిల్వ జీవితాన్ని పొడిగిస్తుంది.

**3) డీహైడ్రేషన్:**

ఈ చికిత్సలో మూడు దశలు ఉంటాయి. అవి ముందస్తు చికిత్స, ఎండబెట్టడం మరియు నిల్వ చేయడం.

**ఎ) ముందస్తు చికిత్స:**

పుట్టగొడుగులను శుభ్రం చేసి, వేడినీటిలో 2 నిమిషాలు ఉడకబెట్టి చల్లటి నీటిలో 2 నిమిషాలు ముంచండి పుట్టగొడుగులను 0.2 శాతం పొటాషియం మెటా బైసల్ఫైట్ మరియు 1 శాతం సిట్రేక్ యాసిడ్ ఉన్న నీటిలో ముంచి ఎండబెట్టడానికి ఉపయోగించండి.

**బి) ఎండబెట్టడం:**

ఎండలో ఎండబెట్టడం : ముందుగా చికిత్స చేసిన పుట్టగొడుగులను తాజా ఉత్పత్తిలో 1/10 వ బరువు వచ్చే వరకు బహిరంగ సూర్యకాంతిలో ఎండబెట్టాలి. ఎండబెట్టిన తర్వాత, అది 3 నెలలు నిల్వ చేయబడుతుంది. అయితే రంగు గోధుమ రంగులోకి మారవచ్చు మరియు తుది ఉత్పత్తి యొక్క రూపాన్ని మంచిది కాదు.

**ప్లో డ్రైయర్‌లో ఆరబెట్టడం:**

ముందుగా చికిత్స చేసిన పుట్టగొడుగులను 60° సెం.గ్రే. వద్ద వేడిచేసిన గాలిలో 6-8 గంటలు ఆరబెట్టండి. ఈ ప్రక్రియ తుది తేమ స్థాయిని3-5% కి తీసుకురావడానికి దారితీస్తుంది.

**వాక్యూమ్ ఎండబెట్టడం:**

ముందుగా చికిత్స చేసిన పుట్టగొడుగులను 40° సెం.గ్రే. వద్ద వాక్యూమ్ స్థితిలో తక్షణమే ఆరబెట్టండి. ఈ ప్రకియ చాలా నాణ్యమైన పుట్టగొడుగులను ఇస్తుంది. అయితే ప్రాసెసింగ్ ఖర్చుగా ఉంటుంది.

**4) క్యానింగ్:**

క్యానింగ్ చాలా పెద్ద స్థాయిలో అవలంబించబడింది. ముఖ్యంగా బటన్ మష్రూమ్‌లసంరక్షణ కోసం, క్యానింగ్ ప్రయోజనం కోసం, పుట్టగొడుగులను ప్రారంభ దశలో పండించాలి. ఏకరీతి పరిమాణంలోని పుట్టగొడుగులు ఎంపిక చేయబడతాయి మరియు ప్రాసెస్ చేయడానికి ముందు కాండాలు కత్తిరించబడతాయి.

## విధానం :

- మురికి మరియు ఇతర విదేశీ పదార్థాలను తొలగించడానికి పుట్టగొడుగులను శుభ్రమైన నీటిలో కడగాలి.
- మష్రూమ్‌ను వేడి నీటిలో 2 నిమిషాలు ముంచి, బయటకు తీసి చల్లటి నీటిలో 2 నిమిషాలు ముంచండి.
- పత్యేకంగా తయారు చేసిన క్యాన్లలో 3/4 సామర్థ్యాలవరకు పుట్టగొడుగులను నింపండి. (సుమారు 220 గ్రా. పుట్టగొడుగులను 1-ఎల్.బి. డబ్బాల్లో నింపుతారు)
- 2 శాతం సాధారణ ఉప్పు, 2 శాతం చక్కెర మరియు 0.3తో కూడిన ఉప్పు ద్రావణాన్ని జోడించండి.
- కేవలం అంచు వరకు నింపడానికి సిట్రిక్ యాసిడ్ శాతం. (జోడించే ముందు, ఉప్పు ద్రావనాన్ని ఉడకబెట్టి, మస్లిన్ క్లాత్ ద్వారా ఫిల్టర్ చేయాలి) (సుమారు 125 మి.లీ. ద్రావణం 1 పౌండ్ క్యాన్‌కు అవసరం)
- క్యాన్‌పై మూత ఉంచండి మరియు డబ్బాలమధ్యలో ఉష్ణోగ్రత 80-85° సెం.గ్రే. చేరుకునే వరకు వేడి నీరు లేదా ఆవిరిలో క్యాన్‌లను ఉంచండి.
- గాలి చొరబడని సీమ్ పొందడానికి డబ్బాను సీమర్‌పై మూసివేయండి.

- 20-25 నిమిషాలపాటు 10 ఎల్.బి. ఒత్తిడితో ఆటోక్లేవ్‌లో క్యాన్‌లను క్రిమిరహితం చేయండి.
- స్టెరిలైజేషన్ తర్వాత వెంటనే క్యాన్లను శీతలీకరణ కోసం శుభ్రమైన చల్లని నీటిలో ఉంచండి.
- డబ్బాలను పొడి గుడ్డతో తుడిచి, చల్లని పొడి ప్రదేశంలో నిల్వ చేయండి. ఈ ప్రక్రియ నిల్వ జీవితాన్ని 12 నెలలవరకు పొడిగిస్తుంది.

# వైరల్ వ్యాధులు

వైరస్ అనేక రకాలుగా ఉంటాయి. ఈ వైరస్‌ల వలన పడకల మీద బేర్ పాచెస్‌లాగా కనబడడం.

- చిన్న టోపిలతో పొడువుగా వంగిన కాండాలు.
- పుట్టగొడుగులను ముందుగానే తెరవడం.
- కాడలు కొమ్ముయొక్క ఆధారం వైపుగా కుంచించుకుపోవడం
- డ్రైయింగ్ పిన్ హెడ్స్
- సోకిన మైసిలియం పడకలతో నెమ్మదిగా పెరుగుతుంది మరియు పండ్ల శరీరాలు ఉత్పత్తి చేయబడవు.
- మొలకెత్తే సమయంలో పంటకు సోకిన వ్యాధి అధిక స్థాయికి దారి తీస్తుంది.

## వైరస్ సంక్రమణ వ్యాప్తి మరియు మూలం

- సోకిన పుట్టగొడుగులబీజాంశం
- మునుపటి పంటలనుండి మైసిలియం కూడా ట్రేలలో జీవించి ఉంటుంది.
- పుట్టగొడుగులషెడ్లు కూడా సోకిన బీజాంశాలను విడుదలచేయగలవు.
- పొలం చుట్టూ ఉన్న దుమ్ము సోకిన బీజాంశాలను విడుదలచేయగలవు.
- పొలం చుట్టూ ఉన్న దుమ్ము సోకిన బీజాంశాలను పరిచయం చేయవచ్చు.
- కంపోస్ట్ అంతటా 60° సెం.గ్రే. ఉష్ణోగ్రతను నిర్వహించండి.
- శీతలీకరణస మయంలోబీ జాంశాలు ప్రవేశించకుండాని రోధించడానికిగాలిని ఫిల్టర్ చేయండి మరియు గదులను సరిగ్గా మూసివేయండి.
- కార్మికులు శుభ్రమైన-విడి దుస్తులను కలిగి ఉండేలా చూసుకోండి.
- స్పాన్-రన్ భవనాలకు సంపూర్ణ ఫిల్టర్లు అమర్చబడి ఉన్నాయని నిర్ధారించుకోండి
- పాత-సోకిన మైసిలియా నుండి సంక్రమణను నివారించడానికి ట్రేలను శుభ్రం చేయండి.

# ఆకుపచ్చ అచ్చులు

**ఆకుపచ్చ అచ్చు నియంత్రణ:**

1. సోడియ హైపోక్లోరైట్ ద్రావణం, ఉప్పు, సున్నం లేదా జిప్సం మరియు సున్నం మిశ్రమంతో మచ్చలను కప్పండి.
2. సిబ్బంది కదలికలు వ్యాధి వ్యాప్తిని మరింత తగ్గిస్తాయి.
3. కేసింగ్ వద్ద క్లోరోథలోనిల్ లేదా కేసింగ్ మెటీరియల్‌లో కలపండి 100 యం.2కి 254 యం.ఎల్. సూత్రీకరణ
4. ఉత్పత్తి యొక్క క్లోరోథలోనిల్ స్థాపించబడిన ఇన్ఫెక్షన్‌కు వ్యతిరేకంగా ప్రభావంతంగా ఉండదు. కానీ తగ్గుతుంది.

**దాల్చిన చెక్క అచ్చు (కోమ్లోస్పోరియం పుల్వా (పెజిజా ఆస్ట్రోకోడెర్మా)**

1. ఈ అచ్చు యొక్క రంగు పసుపు బంగారం నుండి బంగారు గోధుమ నుండి దాల్చిన చెక్క గోధుమ వరకు ఉంటుంది.
2. ఇది వృత్తాకార పాచెస్‌లో వేగంగా పెరుగుతుంది.
3. ఇది మట్టిలో చాలా సాధారణం మరియు తడి చెక్కపై వర్ధిల్లుతుంది.
4. స్పాన్ రన్ సమయంలో వేడెక్కిన కంపోస్ట్‌లోని ప్రాంతాలను వలసరాజ్యం చేయవచ్చు.
5. ఇది తరచుగా క్రిమిరహితం చేయబడిన నేలపై సంభవిస్తుంది.
6. లైంగిక ఫలాలు ఇచ్చే శరీరాలు మొదటిసారి కనిపించిన చాలా వారాల తర్వాత కనిపిస్తాయి.

**పింక్ అచ్చు (న్యూరోస్పోరా ఎస్.పి.పి.)**

1. సాధారణంగా అగర్ మరియు ధాన్యం మీద అప్పుడప్పుడు కనిపిస్తుంది.
2. ఇది ప్రకృతిలో సర్వవ్యాప్తి చెందుతుంది, పేడపై, నేలల్లో మరియు క్షీణిస్తున్న మొక్కలపదార్థాలపై సంభవిస్తుంది.
3. న్యూరోస్పారా బీజాంశం అధిక ఉష్ణోగ్రతల వద్ద మరింత సులభంగా మొలకెత్తుతుంది.
4. పుట్టగొడుగుల సంస్కృతిలో కనిపించే గులాబీ అచ్చు చాలా తరచుగా న్యూరోస్పోరా సిటోఫిలా.
5. హానికరమైన కలుషితాన్ని తొలగించడం కష్టం.
6. అన్ని సోకిన సంస్కృతులను ప్రయోగశాలనుండి వీలైనంత త్వరగా తొలగించాలి.
7. ప్రయోగశాలను పూర్తిగా శుభ్రపరచడం ఖచ్చితంగా అవసరం
8. కాలుష్యం కొనసాగితే, అన్ని స్పాన్‌లను తీసివేసి, మళ్ళీ ప్రారంభించండి.




భాకృఅనుప
ICAR

వివరాలకు సంప్రదించండి :

యూత్ ఫర్ యాక్షన్

## కృషి విజ్ఞాన కేంద్రం, మహబూబ్‌నగర్-I

మదనాపురం, వనపర్తి జిల్లా, తెలంగాణ. Pin : 509 110, Cell : 9581262296

Email : kvk_mahaboobnagar@yahoo.co.in website : www.yfakvkmahabubnagar.org


(రెఫరేన్స్ : ప్రొపెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం హైద్రాబాద్.)